నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 15 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 15, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES


## ఖండాంతరాలకు ప్రకృతి ఆరాధన

**బతుకమ్మతో విశ్వవ్యాప్తమైన తెలంగాణ సంస్కృతి**

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

అధికారిక వేడుకల నిర్వహణ సీఎం కేసీఆర్ ఘనత

ఆడపడుచులకు పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరెలు

నాడు నిరాదరణకు గురైన బతుకమ్మకు నేడు ఎంతో వైభవం

దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

మన సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టింది ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి మనదని, అటువంటి సంస్కృతి నేడు ఖండాతరాలకు విస్తరించిందని తెలిపారు. బతుకమ్మ సంబురాలు నేడు విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. సూర్యాపేటలోని నివాసంలో తన సతీమణి సునీతతో కలిసి మంత్రి బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా ఆడబిడ్డలకు ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. దేవీ శరన్నవ రాత్రోత్సవాలను కూడా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

– సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14



సూర్యాపేటలో బతుకమ్మ పేరుస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..
బంగారు బతుకమ్మ ఉయ్యాలో...
ఒక్కేసి.. పువ్వేసి చందమామ..
ఒక్క జాము ఆయె చందమామ...
శ్రీగౌరీ నీ పూజ ఉయ్యాలో..
చేయబూనితిమమ్మా ఉయ్యాలో...

## దద్దరిల్లేలా ప్రజా ఆశీర్వాద సభ

**హాజరుకానున్న గులాబీ బాస్ కేసీఆర్**



భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆశీర్వాద సభ ఏర్పాట్లపై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

జూనియర్ కాలేజ్ మైదానంలో ముమ్మర ఏర్పాట్లు

సభ సక్సెస్‌కు బీఆర్‌ఎస్ ప్రత్యేక ప్రణాళిక

గ్రామాలు, పట్టణాల వారీగా ఇంచార్జీల నియామకం

క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు

స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం

50వేల మందికిపైగా తరలివస్తారని అంచనా

విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పైళ్ల పిలుపు

బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ భువనగిరి పర్యటనకు సర్వం సిద్ధమవుతున్నది. ఎన్నికల నేపథ్యంలో కదన రంగంలోకి దూకేందుకు నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో దాదాపు పూర్తి కావచ్చాయి. సీఎం సభకు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధమవుతుండగా, మరోవైపు బీఆర్‌ఎస్ కూడా ఆయా గ్రామాలు, పట్టణాల వారీగా ఇన్‌చార్జీలను నియమించింది. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు నిర్వహించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభకు సుమారు 50వేల మందికి పైగా హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో గులాబీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ)

3లో..

## ఒక్కేసి పువ్వేసి చందమామ..

**వైభవంగా ఎంగిలి పూల బతుకమ్మ**

పూల జాతరకు ఆడబిడ్డల ఘన స్వాగతం

ఊరూవాడ ఉత్సాహంగా ఆటపాటలు

మధ్య పేజీల్లో..

ఆడబిడ్డల అపురూప వేడుక.. పూల పండుగ బతుకమ్మతో ఊరూవాడ ఉయ్యాల పాటలు మొదలయాయి. తొమ్మిది రోజులపాటు సాగనున్న సంబురాల్లో తొలిరోజు ఆదివారం ఎంగిలిపువ్వు బతుకమ్మను ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి.. ఒక్క చోటకు చేర్చి అలుపు అన్నదే లేకుండా ఆడబిడ్డలంతా ఆడిపాడారు. బతుకు చల్లంగ ఉండాలని గౌరమ్మను పూజించారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములై ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు.



సూర్యాపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



## సమన్వయంతో పని చేద్దాం

సమష్టి కృషే గెలుపునకు మార్గం

ప్రతి గడపకూ వెళ్లండి.. సంక్షేమం, అభివృద్ధిని వివరించండి

కాంగ్రెస్ అబద్ధపు గ్యారెంటీలను తిప్పికొట్టండి

తుంగుతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

బీఆర్‌ఎస్ బూత్ కమిటీ ఇంచార్జీలతో సమావేశం

6లో..



మోత్కూరులో బూత్ కమిటీ ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, చిత్రంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

## ఎడమ కాల్వకు మరో 5 రోజులు నీళ్లు

ఎమ్మెల్యే శానంపూడి విజ్ఞప్తి మేరకు పొడిగింపు

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

2లో..

నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలను మరో 5 రోజులు పొడిగిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నీటి పారుదల శాఖకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు వేసిన పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్న విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సీఎం కేసీఆర్ స్పందిస్తూ ఇప్పటికే ఇచ్చిన షెడ్యూల్‌కు అదనంగా ఈ నెల 21 వరకు నీటి విడుదలను పొడిగించాలని ఆదేశించారు. ఎగువ కృష్ణా నుంచి వరద లేని నేపథ్యంలో సాగర్ జలాశయంలో సమృద్ధిగా నీళ్లు లేకపోయినా పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు ఇస్తుండడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– నేరేడుచర్ల, అక్టోబర్ 14